నమస్తే తెలంగాణ

మహబూబ్‌నగర్

నారాయణపేట

5 | మహబూబ్‌నగర్, గురువారం 19 జూన్ 2025 | MAHABUBNAGAR NARAYANPET

బందిపోట్లలా రైతులను చిత్రీకరిస్తారా?

- బేడీలతో తీసుకెళ్లడం దుర్మార్గం
- అక్రమ కేసులు వెంటనే ఎత్తేయాలి
- లేదంటే ఆందోళన ఉధృతం చేస్తాం
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూ బ్‌గర్, జూన్ 18 : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మేము తుమ్మిళ్ల ప్రాజెక్టు తెచ్చి వేలాది ఎకరాలకు నీరందిస్తే, వందల ఎకరాలు మార్కెట్ ధరకు కొని ఎస్సీలకు ఇస్తే ఈ రోజు వారి భూములు లాక్కొని ఇథనాల్ ఫ్యాక్ట రీను ఏర్పాటు చేస్తున్నదని మాజీ మంత్రి శ్రీనివా స్‌గౌడ్ ఆరో పిం చారు. ఈ ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నం చేస్తే రైతులపై అక్రమంగా కేసులు పెట్టి ఈ ప్రజా ప్రభుత్వం వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడమే కాకుండా అన్నం పెట్టే అన్న దాతల చేతులకు బేడీలు వేసి ఈ రోజు కోర్టుకు తీసుకురావడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జోగుళాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీని వ్యతి రేకించిన రైతులను పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపిం చగా బుధవారం రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా జైలు నుంచి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా జైలుకు వచ్చిన మాజీ మంత్రి రైతులను పరామర్శిం చారు. తెలంగాణ ఉద్యమంలో మేము కూడా జైలుకు వెళ్లామని, గాంధీజీ కూడా దేశ స్వాతంత్ర్యం కోసం జైలులో ఉన్నారని, మీరు అధైర్య పడొద్దని మీ భూమి కోసం పోరాటం చేశారని దేశ ద్రోహం ఏమీ చేయ లేదన్నారు. మీకు మేము అండగా ఉంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తుమ్మిళ్ల ప్రాజెక్టు ద్వారా వేలాది ఎకరాలకు నీరు అందించాం, వేరే ప్రాంతం వాళ్లు అలం పూర్, గద్వాలకు వలస వచ్చే విధంగా బీఆర్ఎస్ హయాంలో చేశాం. ఇప్పుడిప్పుడే పచ్చబడుతున్న పొలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిం చడం సరికాదన్నారు. రైతులకు బేడీలు వేసి తీసుకుపోవడం అసలు మంచిది కాదన్నారు. దొంగల లెక్కన రైతులను చూడటం బాధాకరమన్నారు. అణిచి వేతలను ఎదిరించే స్వభావం తెలంగాణ ప్రజల రక్తంలో ఉందన్నారు. కేసుల పేరుతో ఆరాచకం చేస్తే సరికాదని, ప్రభుత్వం, అధికారుల తీరు ఇదే విధంగా ఉంటే 12 గ్రామాలకు 1,200 గ్రామాలు అండగా వచ్చి పోరాటం చేస్తాయన్నారు. డ్యూటీలో ఉన్న జైలర్‌ని కూడా కేసులో పెట్టారు. పొలాల వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటున్నా రైతులను పట్టుకొచ్చి కేసులు పెట్టారు, తప్పుడు కేసులను నమోదు చేశారు. పంటలు పండించే చోట పరిశ్రమ వద్దని, వెంటనే రద్దు చేయాలని, రైతుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పట్టణ అధ్య క్షుడు శివరాజ్, నాయ కులు నవకాంత్, పాల సతీశ్, రాజోళి మండల నాయకుడు మైపా రెడ్డి పాల్గొన్నారు.

జైలు నుంచి విడుదలైన రైతులు

14 రోజుల రిమాండ్ అనంతరం జిల్లా జైలు నుంచి బుధవారం సాయంత్రం 6:50 గంటలకు 12 మందిని బెయిల్ మంజూరు అయ్యింది. నిబం ధల ప్రకారం జైలు అధికారులు తనిఖీలు చేసి పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన బి. చిన్న నర్సింహులు, కే నర్సింహ, భరత్‌కుమార్, చిన్న నరేందర్, నల్లబోతుల కటాం, పరశురా ముడు, శివ గౌడ్, ఎన్ తిమ్మారెడ్డి, సూర్యప్రకాశ్, భీమన్న, మనో హర్, యేసన్నను జైలు నుంచి విడుదల చేశారు.

పాలమూరు జిల్లా జైలు నుంచి విడుదలైన రాజోళి మండల రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

రైతుల చేతులకు బేడీలతో తీసుకెళ్తున్న పోలీసులు

ఆది నుంచి జిల్లా పోలీసుల అత్యుత్సాహం

ఇథనాల్ కంపెనీ ఏర్పాటు విషయంలో ఆది నుంచి పోలీసులు, గ్రామస్తుల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంటూనే ఉన్నది. ఇథనాల్ పరిశ్రమ వద్దని రైతులు వ్యతిరేకిస్తుంటే, పోలీసులు మాత్రం కంపెనీ యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఆది నుంచి కూడా పోలీసులు కంపెనీ యాజమాన్యానికి మద్దతుగా రైతులపై తప్పుడు కేసులు నమోదు చేసినట్లు పెద్దధన్వాడ రైతులు ఆరో పిస్తున్నారు. కంపెనీ విషయంలో మొదటి నుంచి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ రైతులను భయభ్రాంతులకు గురి చేసినట్లు రైతులు ఆరో పించారు. ఏదేమైనా న్యాయమే గెలుస్తుందని చెప్పడానికి రైతులకు వచ్చిన బెయిల్ నిదర్శనం.

రైతు కుటుంబాల ఆక్రోశం

కాలుష్యం వెదజల్లె కంపెనీ వద్దని శాంతియుత ఉద్యమాలతో అడ్డుకోవడమే నేరమా..? ఎంత మందిని హత్య చేశారని చేతులకు బేడీలు వేసి లాక్కెల్లారు.. అని బాధిత కుటుంబ సభ్యులు, బాధిత గ్రామాల ప్రజలు ప్రభుత్వంపై ఆక్రోశం వెళ్లగక్కారు. అన్నం పెట్టే అన్న దాతలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా..? అని ప్రశ్నిస్తున్నారు. ప్రజా శ్రేయస్సును కోరే ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం, ప్రజల కష్టాలపై ఎందుకు దృష్టి సారిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్యాయాన్ని ప్రశ్నించే రైతులను అరెస్టు చేసి జైళ్ల పాలు చేస్తుంటే....పాలకులు చేతులు ముడుచుకొని కూర్చున్నారని ఆవేదన చెందారు.

చేతులకు బేడీలతో వీడియో వైరల్

పోలీసులు ఎంత గట్టి బందో బస్తు ఏర్పాటు చేసినా, మీడియా వారిని ఫొటోలు, వీడియోలు తీయొద్దని హుకూం జారీ చేసినా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి రైతుల చేతులకు బేడీలు ఉన్న ఫొటోలు, వీడియోలు సామా జిక మాధ్యమాల్లో, ఓ టీవీ చానల్లో వైరల్ అయ్యింది. దీంతో పోలీస్ ఉన్నత స్థాయి బాస్‌లు క్షేత్ర స్థాయిలో ఉన్న సిబ్బందిపై చిందులేసినట్టు సమాచారం.

మహబూబ్‌నగర్ నుంచి సొంతూళ్లకు క్రూజర్‌లో వెళ్తున్న రైతులు

రైతులకు సంకెళ్లు

నాడు లగచర్ల.. నేడు పెద్ద ధన్వాడ

- బెయిల్ మంజూరైనా బేడీలెందుకని ఉమ్మడి జిల్లా ప్రజల ప్రశ్నలు
- మొదటి నుంచి జోగుళాంబ గద్వాల పోలీసుల అత్యుత్సాహం
- జిల్లా పోలీసులు, ప్రభుత్వ తీరును తప్పు పడుతున్న రైతులు, ప్రజా సంఘాలు

గద్వాల/అలం పూర్, జూన్ 18 : వారు తీవ్రవాదులు కాదు.. హత్యలు అరాచకాలు చేసిన వ్యక్తులు అసలే కాదు.. సామాన్య బక్క చిక్కిన రైతులు.. వారు ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తేనే అందరికీ ఐదు వేళ్లు నోట్లోకి వెళ్తాయి. వారు పస్తులున్నా.. ప్రకృతి సహకరించకున్నా భూమిని నమ్ముకొని జీవిస్తున్న సామాన్య రైతులు. వారు చేసిందల్లా బంగారు పంటలు పండే తమ పొలాల పక్కన పచ్చని పైర్లను నాశనం చేసే ఇథనాల్ మహమ్మారి అనే పరిశ్రమను కొంత మంది కార్పొరేట్ శక్తులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తే, పరిశ్రమ ఏర్పాటైతే తమ నోటికాడ ముద్ద విషం అవుతుందని కడుపు మండి ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం ఆపాలని, శాంతియుత వాతావరణంలో నిరసనలు, నిరాహార దీక్షలు చేశారు. ఏనాడూ కంపెనీ ఆస్తులు ధ్వంసం చేయలేదు. కార్పొరేట్ కంపెనీ యాజమాన్యం ఇచ్చే కాసులకు కక్కుర్తి పడిన నడిగడ్డ ఖద్దరు గద్దలు కంపెనీ యాజమాన్యానికి చేయూత నిచ్చి, కంపెనీ నిర్మాణ పనులు ప్రారంభించే సమయంలో యాజమాన్యం కవ్వింపు చర్యలకు పాల్పడితే వారు కంపెనీ ఏర్పాటును అడ్డుకోవడంతో పాటు, తమ హక్కుల కోసం తమ భూములను కాపాడు కోవడంలో భాగంగా కంపెనీ దగ్గర ఆందోళన చేశారు. ఆందో ళన చేసే క్రమంలో యాజమాన్యం కవ్వింపు చర్యలకు పాల్పడగా ఆగ్రహించిన రైతులు కంపెనీ ఆస్తులు ధ్వంసం చేశారు. అందులో భాగంగా 41మంది రైతులపై కేసులు నమోదు చేయగా 12 మంది అన్న దాతలను జైలుకు తరలించారు. రైతులపై దాడికి పాల్పడిన యాజమాన్యంపై కేసులు నమోదు చేయకుండా ఇక్కడి పోలీసులు తమ వక్రబుద్ధిని చూపిం చారు. అందుకు ఫలితంగా అక్కడ ఎస్సైని బదిలీ చేశారు.

హక్కుల కోసం పోరాడితే అన్నదాతకు బేడీలా..?

గ్రామ సమీపంలో తుంగభద్రనది నది పరీవా హక ప్రాంతంలో బంగారం పండే భూములు, ఇథనాల్ కంపెనీ పేరుతో పచ్చని పల్లెల్లో చిచ్చు పెడుతూ తమకు ముద్ద పెట్టే భూములు లాక్కొనే యత్నం చేస్తుంటే కడుపు మండిన రైతన్న తమ భూములను, హక్కులను కాపాడుకోవ డానికి యాజమాన్యంపై తిరగబడ్డారు. కానీ కనికరం లేని కాంగ్రెస్ సర్కార్ పది మందికి పట్టెడు అన్నం పెట్టే రైతన్నకు సంకెళ్లు వేసి ఏదో పెద్ద నేరం చేసిన వారిలాగా రైతులకు సంకెళ్లు వేసుకొని కోర్టుకు తీసుకరావడంపై అటు రైతన్నలు, రైతు సంఘాలు, ప్రజాసం ఘాల నాయకులు తీవ్రంగా మండి పడుతున్నారు. నాడు న్యాయం కోసం పోరాడితే లగచర్ల రైతులకు సంకెళ్లు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రాజోళి మండలం పెద్దధన్వాడ గ్రామ రైతులు ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తే వారికి సంకెళ్లు వేసి రైతుల పట్ల క్రూరంగా వ్యవ హరిం చడంపై అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ తీరుపై మండి పడుతున్నారు.

బెయిల్ మంజూరైనా ?

ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన రాజోళి మండలం పెద్దధన్వాడ గ్రామానికి చెందిన 41 మంది రైతులపై రాజోళి పోలీసులు ఈ నెల 4వ తేదీన కేసు నమోదు చేశారు. అందులో 12మంది రైతులను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చారు. వారికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ ముగియడంతో, జిల్లా కోర్టు 12మంది రైతులకు సంబంధించి మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. అయితే కోర్టు ఆర్డర్ రాలేదనే నెపంతో వారిని విడుదల చేయలేదు. రిమాండ్ ముగిసిన నేప థ్యంలో 12మంది రైతులను ఉగ్రవాదులను తీసుకువచ్చినట్లు బేడీలు వేసుకొని బుధవారం అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు తీసు కొచ్చారు. రైతులను జిల్లా జైలు నుంచి అలంపూర్ కోర్టుకు తీసుకువచ్చే సమయంలో ఇద్దరిదద్దరికి బేడీలు వేసు కొని తీసుక రావడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. బెయిల్ మంజూరైనా అన్నదాతలకు బేడీలు వేసు కొని అలంపూర్ కోర్టుకు తీసుకురావడంపై రైతు, ప్రజా సంఘాల నాయకులు మండి పడుతున్నారు.

షరతులతో కూడిన..

మంగ ళవారం సాయంత్రం 12 మంది రైతులకు బెయిల్ రావడం, రిమాండ్ గడువు ముగియడంతో బుధవారం 12 మంది రైతులకు పోలీసులు బేడీలు వేసు కొని అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి ఎదుట హాజరుపర్చారు. బెయిల్‌కు కావాల్సిన జామీన్ పత్రాలతో పాటు ఇద్దరు సాక్షులు, పదివేల పూచీకత్తును సమర్పించడంతో జడ్జి షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేశారు. పోలీసుల అనుమతి లేనిదే గ్రామం విడిచి వెళ్ల కూడదని, ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంతకం చేసి వెళ్లాలనే షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. అనంతరం వారిని మహ బూబ్‌నగర్ జిల్లా జైలుకు తర లించారు. అన్ని పత్రాలు రైతుల తర ఫున న్యాయవాది జడ్జికి అంద జేయగా, జడ్జి బెయిల్ ఆర్డర్ మంజూరు చేయడంతో ఆ కాపీలను తీసుకొని రైతుల తర ఫున న్యాయవాది మహబూ బ్‌నగర్ జైలు దగ్గరకు వెళ్లి బెయిల్ పత్రాలు చూయించడంతో రాత్రి వరకు రైతులను జైలు నుంచి విడుదల చేశారు.

బేడీలు వేయడానికి వారేమైనా రౌడీలా..?

చేతులకు బేడీలు వేసి కోర్టుకు తీసుకుపోవడానికి వారేమైనా రౌడీలా.. అన్నం పెట్టే అన్నదాతలు. అలాంటి వారిని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడడమే సిగ్గుచేటు. ఇథనాల్ కంపెనీ మాకొద్దని ఎదిరించిన రైతులపై ఈ ప్రభుత్వం కక్ష కట్టింది. లగచర్ల మాదిరి అలంపూర్‌లో కూడా రైతులకు బేడీలు వేశారు. కంపెనీ అనుమతులు రద్దు చేస్తాం ఎట్టి పరిస్థితుల్లో కంపెనీ ఏర్పాటు చేయనీయం అన్న మంత్రులు హామీలు ఏమయ్యాయి. కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్యపెడుతూ ప్రజా సమస్యలను రాజకీయం చేస్తున్నారు. కాంగ్రెస్ వారికి కమీషన్లే ముఖ్యం.. వాటి కోసం ఎవరి ప్రయోజనాలైనా తాకట్టు పెట్టడానికి వారు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకొని ఇథనాల్ కంపెనీ ఏర్పాటుపై పునరాలోచన చేయాల్సిన అవసరం ఉంది.

- విజయుడు, అలంపూర్ ఎమ్మెల్యే

మగ దిక్కు లేక వ్యవసాయం కుంటుబడింది

ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని చేపట్టిన ఆందోళనలో నా భర్త ఏసన్నను పోలీసులు పట్టుకుపోయారు. దీంతో మా ఇంట్లో పెద్దదిక్కు లేక చాలా అవస్థలు పడ్డాం. అడప దడపా వర్షాలు వచ్చినా నా భర్త లేక పోవడంతో విత్తనాలు కూడా వేసుకోలేదు. ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్లే ఇంత అనర్థాలు జరుగుతున్నాయి. మర్డర్లు, మానభంగాలు చేసినోళ్లలాగా మా వాళ్లను బేడీలు వేసి కోర్టుకు తీసుకుపోవడం చాలా బాధగా ఉంది. ప్రభుత్వం దిగి వచ్చి న్యాయం చేసే వరకు మా పిల్లల భవిష్యత్ కోసం మా ప్రాణాలైనా అర్పిస్తాం కానీ ఇథనాల్ కంపెనీని పెట్టనీయం.

- రంగమ్మ, బాధిత కుటుంబ సభ్యురాలు, పెద్ద ధన్వాడ

బేడీలతో బెదిరేది లేదు..

అక్రమ కేసులు కట్టి బేడీలు వేసి జైలులో పెట్టినంత మాత్రానా ఉద్యమం ఆగదు. రైతులకు బేడీలు వేసి బెదిరించలేరు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు మోక మీదకు వచ్చి అన్ని విషయాలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి. అన్నదాతలను దోచుకోవడమే ప్రభుత్వ లక్ష్యమా? రైతులను రాజును చేస్తాం అని చెప్పి కటకటాల పాలు చేయడం ఎంత వరకు కరెక్టు. ఉగ్రవాదుల్లాగా రైతుల చేతులకు బేడీలు వేయడం కరెక్టు కాదు. గత నెల రోజులుగా ఊర్లు అయోమయంలో ఉన్నాయి. ఏ మంత్రి కూడా బాధిత గ్రామాల్లో పర్యటించలేదు. మా వాళ్లు ఈ రోజు విడుదల అయితున్నారు. త్వరలో ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తాం.

- మద్దిలేటి, బాధిత కుటుంబ సభ్యులు, పెద్ద ధన్వాడ

మహబూబ్‌నగర్ జిల్లా జైలు నుంచి విడుదలై వస్తున్న రాజోళి మండల రైతులు

విధులను నిర్లక్ష్యం చేసిన ముగ్గురిపై వేటు : ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, జూన్ 18 : పోలీస్ ఉన్న తాధికారుల సూచనలు పాటించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరించిన ముగ్గురు పోలీసు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉన్నతా ధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్పీ తోట శ్రీనివాసరావు బుధవారం ప్రక టనలో తెలిపారు. రాజోళి పోలీస్ స్టేషన్‌కు సంబం ధించిన కేసులోని వ్యక్తులను పోలీస్ అధికారులు మహబూ బ్‌నగర్ జైలు నుంచి అలం పూర్ కోర్టుకు తీసు కొచ్చే క్రమంలో పోలీస్ ఉన్న తాధికారుల సూచనలు పాటించకుండా విధుల పట్ల అజా గ్రత్తగా, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనలో ఆర్ఎస్సై చంద్రకాంత్, ఏఆర్ ఎస్సైలు సురేశ్, ఆంజనేయులును సస్పెండ్ చేస్తూ ఉన్నతా ధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

రేవంత్‌రెడ్డి ఖబడ్దార్

- రైతు చేతులకు బేడీలా సిగ్గుసిగ్గు
- బీఆర్ఎస్ రాష్ట్ర నేత విజయ్‌కుమార్

గద్వాల, జూన్ 18 : రైతు ద్రోహి రేవంత్‌రెడ్డి ఖబడ్దార్ అంటూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుర్వ విజయ్‌కుమార్ హెచ్చరిం చారు. రైతులను దొంగలు, కూనీకోర్లుగా బేడీలు వేసి కోర్టుకు తీసుకురావడం సిగ్గు చేటన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీ యజమాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముడు పోయిందని బుధవారం ప్రక టనలో ఆయన ఆరో పిం చారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రాజోళి మండలంలోని పెద్దధన్వాడ గ్రామంతో పాటు మరి కొన్ని గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కంపెనీకి ఒత్తాసు పలుకుతూ రైతులపై అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపారన్నారు. కోర్టు విధించిన 14రో జుల రిమాండ్ ముగియడంతో పోలీసులు అలం పూర్ కోర్టులో హాజరు పరిచేం దుకు రైతులను తీసుకొచ్చిన సందర్భంలో అన్నదాతల చేతులకు బేడీలు వేసిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని పేర్కొన్నారు. సీఎం రేవంత్ పాలమూరు రైతులపై పగ బట్టారని ఆరో పిం చారు. మొన్న సొంత నియో జకవర్గం కొడంగ ల్‌లోని లగ చర్ల గిరి జన రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర రేవం త్‌రెడ్డి ప్రభుత్వానిది అన్నారు. ఇప్పుడు అదే పాల మూరు నుంచి అలంపూర్ నియో జకవర్గంలోని రాజోళి మండలం పెద్దధన్వాడ రైతులపై అక్రమ కేసులు పెట్టి ఈ రోజు బేడీలు వేశారన్నారు. అన్నం పెట్టే అన్న దాతలంటే నీకు ఎందుకంత కోసం అని ప్రశ్నించారు. తక్షణమే పెద్దధన్వాడ గ్రామ రైతులకు క్షమాపణ చెప్పాలని, వారిపై పెట్టిన అక్రమ కేసులను కొట్టి వేయాలని డిమాండ్ చేశారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్ రూరల్, జూన్ 18 : స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సూచించారు. బుధవారం కొల్లా పూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహి ళలకు నెలకు రూ.2500, కల్యా ణలక్ష్మికి తులం బంగారం, పింఛన్ల పెంపు వంటి అనేక పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందని ఆరో పిం చారు. కేసీఆర్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో చేప ట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి స్థానిక ఎన్నికల్లో పార్టీని గెలిపిం చడానికి అందరూ కలిసిక ట్టుగా పనిచేయాలని పిలు పుని చ్చారు. సమా వేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్‌రెడ్డి, కిషన్‌నాయక్, విండో డైరెక్టర్ నర్సింహ, బీఆర్ఎస్ పట్టణ అధ్య క్షుడు సాంబశివుడు, వర్కింగ్ ప్రెసి డెంట్ శ్రీనివాసులు, నాయకులు సురేందర్‌రావు, భాస్కర్‌రావు, ఖాదర్‌పాషా,వెంక టస్వామి, జంబులయ్యా పాల్గొన్నారు.

కక్ష్యపూరితంగానే కేసులు..

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌పై సీఎం రేవం త్‌రెడ్డి కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, పదేండ్లు రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడి పిన వారిని వేధిం చడం సిగ్గుచే టని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం కొల్లాపూర్‌లో నిర్వ హించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలన చేతగాక, ధైర్యంగా ఎదుర్కొనే దమ్ములేక కాళేశ్వరం, ఈ ఫార్ములా రేస్ అంటూ విచారణ పేరుతో కక్ష్యసా ధింపు చర్యలు చేప ట్టడం సరికాదన్నారు. సింగోటం, గోపల్‌దిన్నె రిజర్వాయర్ పనులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నిం చారు.

పథకాల డొల్లతనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి
- నమ్మకద్రోహులకు పార్టీలో స్థానం లేదు
- కార్యకర్తలతో మాజీ మంత్రి సింగిరెడ్డి

వనపర్తి, జూన్ 18(నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలపై ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రదర్శిస్తున్న డొల్లతనాన్ని ప్రజల్లోకి తీసు కెళ్లాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలు పుని చ్చారు. బుధవారం నియో జకవర్గంలోని పెబ్బేరు, శ్రీరంగా పురం మండ లాల వారీగా ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మోస పూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని, అధికారం చేపట్టిన అనంతరం ఒక్క సంక్షేమ పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతున్నాయ ని, అవకాశం కోసమే ఎదురు చూస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇందుకు బీఆర్ఎస్ నాయకులు వ్యూహాత్మకంగా పని చేయాలన్నారు. గ్రామాల్లో ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై దృష్టి నిలిపి బాసటగా నిలవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కాంగ్రెస్ తడ బడుతుందని, ఏడాదిన్నరకు పైగా వాయిదా వేసుకుంటూ వెళ్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్రమ శిక్షణతో పని చేయాలని, ప్రతి కార్యకర్తను అప్రమత్తం చేయడంలో నాయకులు నిమగ్నం కావాలని, పార్టీ ద్రోహులకు బీఆర్ఎస్‌లో స్థానం లేదని తేల్చిచెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమళ్ల అశోక్, మండల అధ్య క్షుడు వనం రాములు, మండ్ల సత్యారెడ్డి, కర్రెస్వామి, వెంకటస్వామి, రంగా పురం కృష్ణారెడ్డి, దిలీప్ రెడ్డి, చిట్యాల రాము, జగన్నాథం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి

పోలీసుల జోక్యంతో వ్యాపారికి మిర్చి బస్తాలు



కోల్డ్ స్టోరేజీ నుంచి స్వాధీనం చేసుకొన్న మిర్చి బస్తాలతో వ్యాపారి రసూల్‌మియా

ఇటిక్యాల, జూన్ 18 : ఎర్రవల్లి మండలంలోని వేముల స్టేజీ సమీపంలోని కోల్డ్ స్టోరేజీలో మిర్చివ్యాపారీ నిల్వ చేసు కొన్న బ్యాడిగ రకం మిర్చి బస్తాలను స్వాధీనం చేయడానికి నిరాకరించిన స్టోరేజీ సిబ్బంది పోలీసుల జోక్యంతో ఎట్ట కేలకు బుధవారం వ్యాపారికి మిర్చి బస్తాలను అందజేశారు. బాధితుడు మిర్చి వ్యాపారీ రసూ ల్‌మియా తెలిపిన వివరాల మేరకు 2023 సంవత్సరంలో కోల్డ్ స్టోరేజీలో రైతులు నిల్వ ఉంచిన 436 బస్తాల బాడిగ మిర్చిని రూ.46 వేల చొప్పున కొను గోలు చేసి అదే కోల్డ్‌స్టో రేజీలో మళ్లీ నిల్వ చేశాడు. రోజు,రోజుకు పడిపోతున్న ధరలు ఎప్పటికైనా పెరగక పోతాయా అనే ఆశతో దీర్ఘకాలంగా నిల్వ ఉంచిన వ్యాపారి గత కొన్ని రోజుల కిందట స్టోరేజీకి వచ్చి నిల్వ ఉంచిన మిర్చిని అమ్మకానికి ప్రయత్నిం చగా రకరకాల కార ణాలు చూయించి స్టోరేజీ సిబ్బంది అతనికి మిర్చి బస్తాలను అందజేయ డానికి నిరాకరించారు. దీంతో అతను మంగ ళవారం కుటుంబ సభ్యులతో కలిసి మిర్చి బస్తాలను అందజేయడం లేదని కోదండా పురం ఎస్సై మురళిని కలిసి ఫిర్యాదు చేశాడు. స్పందించిన ఎస్సై వ్యాపారి దగ్గర ఉన్న అధారాలు విక్ర యించిన రైతుల ఆధారాలు స్టోరేజీలో నిల్వ ఉన్న బస్తాల లాట్ నెంబర్‌లను పూర్తిగా పరిశీలించి యాజమాన్యానికి వివరించి మిర్చి బస్తాలను వ్యాపారికి అందేలా కృషి చేశాడు. దీంతో స్టోరేజీ యాజమాన్యం బుధవారం వ్యాపారికి 289మిర్చి బస్తాలను అందజేశారు. ఇంకా 147 బస్తాలు అందాల్సి ఉందని వ్యాపారి తెలిపాడు.

రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన

- పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్
- పెద్దధన్వాడకు వెళ్తున్న నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

ఇటిక్యాల, జూన్ 18 : రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన కొనసాగుతున్నదని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్య క్షుడు గడ్డం లక్ష్మణ్ ఆరో పిం చారు. పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేయ తలపె ట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీ, రైతుల ఉద్యమాలు వారిపై దాడుల ఘటనలపై నిజ నిర్ధారణ కోసం బయలు దేరిన పౌరహక్కుల నేతలను బుధవారం ఎర్రవల్లి చౌరస్తాలో అలం పూర్ సీఐ రవిబాబు, ఎస్సై వెంకటేశ్ అరెస్ట్ చేసి ఇటిక్యాల స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయొద్దని కోరుతున్న రైతులపై ప్రభుత్వం పోలీసులతో దాడులు చేయించడం, అక్రమంగా కేసులు పెట్టించడం హేయ మైన చర్య అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరిం చడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు. గ్రామస భలు జరిపి ప్రజల ఆమోదం లేకుండా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం ప్రజాసామ్య విరుద్ధమన్నారు. రైతులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తి వేయాలని పోలీసుల అండతో పరిపాలన సాగించడం మాను కోవాలని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో గడ్డం లక్ష్మణ్‌తోపాటు సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుభాన్, నాయకులు జక్కా బాలయ్య, వెంకటేశ్, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల పోలీస్‌స్టేషన్‌లో పౌరహక్కుల నేతలు